


గోడమీది కాలెండర్ పైనే ఉంది కేశవరావు చూపు.

1960, జనవరి 17.

దాని క్రింద 18.

17 తరవాత 18.

ఆ రెండు అంకెల నుంచి అతని దృష్టి మళ్ళటం లేదు. లైటు కాంతిలో 17, 18 ఉజ్జ్వలంగా మెరుస్తున్నట్టు అనిపిస్తోంది అతనికి.

18 తరవాత?

ఏదీ లేదు... కాలెండరు లేదు, గోడ లేదు, గది లేదు, హాస్పిటల్ లేదు. సర్వం శూన్యం.

పెరిగిన గడ్డం, గుంటల్లో కళ్ళు, పీక్కుపోయిన దవడలు.

తను కేశవరావు కాదు—శవరావు.

"కేశూ!"

పిలుపు విన్నాడు కాని, చూపు మళ్ళించలేదు.

కారియర్ స్టూలుమీద పెట్టి పక్కన నిలబడింది తులశమ్మ. ఆమె వెంట నిక్కరు జేబులో చెయ్యి పెట్టుకుని గదంతా వింతగా చూస్తున్నాడు మోహన్.

"కేశూ! కాస్త అన్నం తిను, బాబూ!"

కేశవరావు తులశమ్మవైపు చూశాడు కళ్ళార్పకుండా. ఆమె ముఖంలోకి అదే పనిగా చూడసాగాడు.

"ఏంట్రా, అలా చూస్తావు?"

"రేపు ఆపరేషన్, పెదమ్మా!"

తెలుసున్నట్టు తల వూపింది తులశమ్మ. అంతలో పక్కనున్న కుర్చీలో కూలబడి కన్నీళ్ళు పెట్టుకుంది.

"ఇలా రా, నాన్నా."

మోహన్ బిక్కు బిక్కుమంటూ తండ్రి మంచం

మీ ఉజ్వల భవిష్యత్ కొరకు

ఫోటోగ్రఫీ మరియు స్క్రీన్ ప్రింటింగు నేర్చుకొని మీరు మీ సొంత పరిశ్రమను ఆరంభించండి. మాయొక్క సులభ పద్ధతులు మీరు స్వల్ప పెట్టుబడితో మంచి లాభం పొందుటకు సహాయపడగలవు. ఇంగ్లీషు లేక హిందీ లేక తమిళములో నేర్పబడును. ప్రాస్పెక్టస్ కొరకు 40 పైసలు పోస్టేజితో వ్రాయండి:

**KALAIMATHI NILAYAM**
**Nanjai Thalaiyur-639204**
**TAMILNADU**

**దేవి పిల్సు** REGD.

వాడండి ముఖ్యంగా అలస్యమైన, శ్రమముగాకాక పోయిన, బాధతో కూడిన, లేక ఆగిపోయిన బహిష్టుకు

SEALED PACKING: 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS

Mfrs: SEENU & CO. MADRAS-21

**ప్రోగ్రెస్®**



బర్నర్
అంటే నాణ్యత
అన్నమాట అంటే
చిరకాలపు మన్నిక
ఇబ్బంది పెట్టకుండా
సేవ.
ప్రోగ్రెస్
ఇంటర్నేషనల్ బర్నర్
మేన్యుఫేక్చరింగ్ కం.
పోస్టు బ్యాగ్ నం 17610 బొంబాయి 400 064

ఉచితం ! ఉచితం !!

**తెల్లమచ్చలు**

అన్ని రకాల మచ్చలను, ఏదైపు రంగును మా ప్రఖ్యాత మందు మా ఆంగారు రోజులలో మార్చును. త్వరలోనే చర్మము మామూలు రంగు పొందును. ప్రచారము నిమిత్తము ఒక సీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి. వివరాలకు:

**BHARAT AYURVEDASHRAM,**
P.O. Katri Sarai (Gaya)


దగ్గరగా వచ్చి నిలుచున్నాడు. కేశవరావు వాడి తల నిమురుతూ మెల్లిగా చెప్పసాగాడు:

"రేపటినుంచి నీకు తల్లీ, తండ్రీ అన్నీ నాయనమ్మే! నాయనమ్మ చెప్పినట్లు విని బుద్ధిగా చదువుకో. పెద్దవాడివై సంపాదించి నాయనమ్మను నువ్వైనా సుఖపెట్టు. ఏం??"

అన్నిటికీ తలూపుతున్నాడు మోహన్.

"కేశూ" అంటూ ఏడవసాగింది తులశమ్మ.

"పెద్దమ్మా, మన వంశంలో అందరూ అర్థాయుష్కులే. మా పెదనాన్న పెళ్ళైన సంవత్సరం లోనే చచ్చిపోయాడు. మా నాన్న ముప్పై ఏళ్ళకే నీటి గండాన పోయాడు. దిక్కులేని నన్ను పెంచి పెద్ద చేస్తే నా గతి ఇట్లా అవుతోంది. మా ఇంట అడుగుపెట్టిన దగ్గర నుంచీ నీ బతుకంతా కష్టాలే. మే మెవ్వరమూ నిన్ను ఉద్ధరించలేదు. నువ్వే మా కోసం రెక్కలు ముక్కలు చేసుకుంటూ వచ్చావు. చివరికి వీణ్ణి, కూడా నీ చేతుల్లోనే పెడుతున్నాను."

దుఃఖంతో గొంతు పూడుకు పోవటం వల్ల కేశవరావు ఇక మాట్లాడలేక పోయాడు.

"నాయనా, కేశూ. నన్ను అన్యాయం చేస్తావంట్రా?" అంటూ తులశమ్మ బిగ్గరగా ఏడవసాగింది.

మోహన్ బిక్క ముఖం వేసుకుని నాయనమ్మ వైపు చూడసాగాడు.

* * *

"మా నాయనమ్మ."

"ఎవరూ? ఈవిడా!?"

"అవును ఈవే మా నాయనమ్మ."

"ఐ సీ!"

బియ్యంలో రాళ్ళేరుతున్న తులశమ్మ తలెత్తి చూసింది.

తెల్లకోట్లు వేసుకుని, స్టెతస్కోపులు చేతబట్టి నించుని ఉన్నారు. మోహన్, కమల. బంగారపు బొమ్మలా ఉన్న కమలను చూస్తూ ఉండిపోయింది తులశమ్మ.

"ఏంటే? అట్లా చూస్తూ ఉండిపోయావు? కాఫీ ఇవ్వు."

"రామ్మా! కూచో" అంటూ కమలను ఆప్యాయంగా ఆహ్వానించి లోపలి కెళ్ళింది తులశమ్మ.

ఇల్లంతా కలయజూస్తూ నిర్లక్ష్యంగా కుర్చీలో కూచ్చుంది కమల.

"ఏమిటంత దీక్షగా చూస్తున్నావు? ఇదే మా ఇల్లు మరి" అంటూ నవ్వాడు మోహన్

కమల ఏమీ మాట్లాడకుండా పూలమాల అలంకరించి ఉన్న కేశవరావు ఫోటో వంక చూడసాగింది.

"మై ఫాదర్! నా చిన్నప్పుడే పోయారు. మా నాయనమ్మే ఎన్నెన్నో కష్టాలుపడి నాకు చదువు చెప్పించింది. ఆమె తప్పితే నాకు ఎవ్వరూ లేరు."

"నేను కూడా లేనా?"

మోహన్ నవ్వాడు. నవ్వితే చాలా అందంగా ఉంటాడతను. ఆ నవ్వే కమలను మరీ మరీ ఆకర్షిస్తోంది.

"ఇంతవరకూ మన విషయం నాయనమ్మకు చెప్పలేదు. మీ నాన్నగారు ఆమెతో మాట్లాడితే బాగుంటుందనుకుంటున్నాను."

"మీరు మరీ బీసీ నాటి మాటలు మాట్లాడుతున్నారు. అనెడ్యుకేటెడ్ అయిన మీ బామ్మకేం తెలుస్తుంది? నేరుగా మన నిర్ణయమే మా నాన్నగారితో మాట్లాడి సెటిల్ చేస్తే పోతుంది."

"నో నో. మా నాయనమ్మ అంటే ఏమిటనుకున్నారు? దేవత"

"అబ్బ! అలాగా?! అయితే పూజించవలసిందే" కమల స్వరంలో ఎగతాళి ధ్వనించింది.

"నిజంగా పూజించవలసిన ఇలవేలుపే! తనకి సంతానం లేకపోయినా మా నాన్నను, ఆ తరువాత నన్నూ తన రక్తం ధారపోసి కాపాడింది. తన పేర ఉన్న కాస్త పొలమూ అమ్మి నన్ను డాక్టరు కోర్సు చదివించింది."

తులశమ్మ రెండు ఇత్తడి గ్లాసుల్తో కాఫీ తెచ్చింది.

"కాఫీ తాగమ్మా!"

కాయకష్టంతో కాయలు కాచి మొద్దువారిన తులశమ్మ చేతులు చూస్తూ గ్లాసు అందుకుంది కమల. గ్లాసును తిప్పి తిప్పి చూసి సుతారంగా ఒకగుక్కెడు తాగింది.

"అబ్బ! పావకం!" అంటూ మొహం చిట్లించుకుంటూ గ్లాసు టీపాయ్ మీద పెట్టేసింది.

మోహన్ నవ్వసాగాడు.

* * *

"పిల్లాణ్ణి ముట్టుకుంటే బావుండదు" అంటూ గద్దించింది వర్ధనమ్మ. తులశమ్మ విభ్రాంతి పోయింది.

"ఏమిటమ్మా నువ్వనేది?"

"ఏం—చెవులు పూడిపోయాయా? చెబుతాంటే వినిపించదా? నీ పాటు చేతుల్తో పిల్లాణ్ణి ముట్టుకోవద్దు."

ముడతలు పడిన తులశమ్మ ముఖంలో క్రోధం తాండవించింది.

"ఎవత్తివే నువ్వు, బోడిముండ! ఏమనుకున్నావు? నా వంశపు మొలక నీ ఇంట్లో ఉప్పు మాత్రం చేత నీ పిల్లాడు కాడు."

"నీ పిల్లాడు" అంటూ సాగదీసింది వర్ధనమ్మ.

"ఇదుగో, ముసల్దానా! చివరిసారిగా చెబుతున్నా. విను. ఒకముద్ద తిని ఒకమూల పడుండు. అంతేగాని బాబుని నీ మురికి చేతుల్తో ముట్టుకోవడం, ముసలి మాతితో ముద్దెట్టుకోవడం సహించను" అంది కమల.

కోపంతో ఒళ్ళు తెలియలేదు తులశమ్మకి.

"ఓసి నీటుగత్తె గదే! నీ మొగుణ్ణి ఎత్తి పెంచింది ఈ మురికి చేతులేనే! ఈ నాటికి ఎలాగైతేనేం మొనగత్తెవై నాకొక ముద్ద వేసే దానివయ్యావ్."

"ఏమిటే గోల?" అంటూ వచ్చాడు మోహన్.

"చూశావట్రా నీ పెళ్ళాం వాలకం? నీ కొడుకుని నేను ముట్టుకోగూడదంట! ఒక ముద్ద తిని మూలపడి ఉండాలంట!"

"అవును, అందులో తప్పేముంది? అలాగే ఉండు" అంటూ విసురుగా వెళ్ళిపోఫాలో కూచుని సిగరెట్టు ముట్టించాడు మోహన్.

"ఓరి వాజమ్మా! చివరికి ఊకులుకులాడి వట్లోపడ నువ్వు కూడా ఇట్లాగే అంటా వ్రటా? నీ తాతలు, నీ అబ్బ ఎవరన్నా ఇటా పెళ్ళాలకి దాసులయా రంట్రా?"

"ఛీ! నోర్ముయ్!" అంటూ గర్జించాడు మోహన్.

మోహన్ కోపం ఆసరాగా వర్ధనమ్మ విజృంభించింది.

"ఇహ నువ్వు ఒక్క క్షణం కూడా నా ఇంటిలో ఉండటానికి వీల్లేదు. నడు బయటికి. పోకపోతే మెడబట్టి బయటికి గెంటుతాను. పాడు ముండ!"

తులశమ్మ ఏమీ మాటాడకుండా మోహన్ వైపు చూసింది.

అతను ముక్కుపుటా లుబ్బించి, సిగరెట్టు దమ్ము లాగుతూ 'లైఫ్' మాగజైన్ పేజీలు తిప్ప సాగాడు.

తులశమ్మకు పుట్టెడు దుఃఖం ముంచు కొచ్చింది.

తన భర్తా, మరిదీ, మరిది కొడుకు కేశవరావూ అందరూ గుర్తుకొచ్చారు.

"అయితే వెళ్ళిపొమ్మంటావురా?"

'లైఫ్' మాగజైన్‌లో బొమ్మలు దీక్షగా చూస్తూ తలెత్త లేదు మోహన్.

"నువ్వు తప్ప నా కెవరున్నార్రా, మోహన్! ఈ ముసలితనంలో ఎక్కడికి పోను? నిన్నూ, నీ పిల్లల్నీ కనిపెట్టుకుని బతుకుదామనుకున్నాను—ఏదో పెద్ద ముండని. తొందరపడి అనేశాను. ఇంకెప్పుడూ ఏమీ అననురా. పిల్లోణ్ణి కూడా ముట్టుకోనులే. నిన్నూ, వాణ్ణీ కళ్ళారా చూసుకకంటూ ఉంటాను."

"అదేం కుదరదు. అంత లేసి మాట లని ఇంకా ఇక్కడ ఉందామనే! ముందు బయటకు నడువు, తప్పుడు ముండా!" అంది వర్ధనమ్మ.

"నువ్వు తప్ప ఏ దిక్కూలేని దాన్ని ఇట్లా తోసెయ్యకురా, బాబూ! నా పెనిమిటి వంశంలో మిగిలింది నువ్వూ, నీ కొడుకూ మాత్రమే మిమ్మల్ని చూడకుండా ఒక్క రోజైనా ఉండలేనురా!"

ఎంత మొత్తుకున్నా మోహన్ చలించలేదు.

వర్ధనమ్మ తులశమ్మను గేటు బయటికి నెటి వేసింది.

ఉయ్యేలలో పిల వాడు పెద్దగా ఏడవటం మొదలెటా డు.

'లైఫ్'లో చివరి పేజీ కూడా చూసి నిట్టూర్పు విడిచాడు మోహన్.

* * *

"విన్నావంటమ్మా, తులశమ్మా? నీ మనవడు..." ఆ పైన చెప్పటానికి నోరు రావటం లేదు ఆ మనిషికి.

మైలు దూరాన పొలాల్నొంచి గడ్డి మోపు తెచ్చి పడేసి ఉస్సురంటూ మంచమ్మీద అప్పుడే కూలబడ్డ తులశమ్మ "ఏం బాబూ! ఏమైంది?" అని భయం భయంగా అడుగుతూ ఒక్క ఉదుటున లేచి నించుంది

"స్కూటర్ యాక్సిడెంటులో తల పగిలి..."

'ఓరి నా బిడ్డో!" అంటూ పెద్దపెట్టున ఏడుస్తూ, గుండె బాదుకుంటూ బజారు వెంట పరుగెత్త సాగింది తులశమ్మ.

దారిలో ఏమీ కనిపించటంలేదు ఆమెకి. ప్రపంచం సర్వం శూన్యంలా ఉంది. వీథుల్లో జనం అంతా ఆమె ఏడ్పులు, పెడ బొబ్బలు వింటూ నిలుచుండి పోయారు.

వర్ధనమ్మ మేడ వరండాలోనికి దూసుకుపోయింది తులశమ్మ.

వరండాలో కొందరు డాక్టర్లు నించుని యాక్సిడెంట్ జరిగిన విధానం గురించి తీవ్రంగా చర్చిస్తున్నారు.

శవానికి కొంచెం దూరంగా కళ్ళు తుడుచుకుంటున్న కమలను వర్ధనమ్మ పొదివి పట్టుకుని ఉంది.

ఎవరి నుండీ కడకు మూలుగు కూడా వినిపించటం లేదు. పెద్ద వారి ఇళ్ళల్లో ఏడుపులు వినపడవనే సంగతి అందరికీ తెలిసిందే గదా!

మోహన్ శవం చూడగానే క్షణకాలం కొయ్యబారి పోయింది తులశమ్మ.

తరవాత శవంపై బడి భోరున విలపించ సాగింది.

"ఓరి నా బంగారు కొండో! నాయనమ్మను దిక్కులేని దాన్ని చేసి పొయ్యావంట్రా! ఎవర్ని చూసుకుని నేను బతకాలిరా, మోహన్‌బాబూ?"

ఆమె ఏడుపులో బిల్డింగంతా మారు మోగి పోతోంది.

ఆ ముసలివగ్గును ఓదార్చే ప్రయత్నం ఎవ్వరూ చెయ్యటం లేదు.

అలాగే ఏడ్చి ఏడ్చి తులశమ్మకు శోష వచ్చేసింది.

* * *

"మీరు లక్ష చెప్పండి, పరంధామయ్యగారూ! మీ ఆస్తంతా ఇచ్చి వేస్తున్నప్పటికీ పిల్లా పీచూ ఉన్న స్త్రీని చేసుకోవడానికి ఎవరూ తొందరగా ముందుకు రావడం లేదు" అన్నాడు పేరయ్యశాస్త్రి.

"ఈ రోజుల్లో కూడా ఆ పట్టింపు లాటా యుంటారా?" అన్నాడు పరంధామయ్య.

"ఏ రోజుల్లోనైనా మనిషి మనస్సు మారదు నుమండీ!"

"మరేమిటి దారి?" అంది వర్ధనమ్మ.

"ఏముంది? పిల్లాణ్ణి దూరం చెయ్యటమే."

"రామ రామ! ఎంత మాటన్నారు, శాస్త్రి గారూ?"

"కృష్ణ కృష్ణ మీరనుకున్నంత మాట నేనంటానా, పరంధామయ్యగారూ. పిల వాణ్ణి మీరిద్దరూ దూరంగా తీసుకువెళ్ళి పెంచమంటాను."

"బాగుంది సంబడం! ఆస్తంతా అల్లుడి చేతిలో పెట్టమంటున్నావు—బాగానే ఉంది. మే మిద్దరమూ పట్టి చేతులూ వెళ్ళి కాలూ చెయ్యీ రాని పిల వాణ్ణి సాకుతూ, కన్నకూతురుకు దూరం కావాలంటారా?" అంది వర్ధనమ్మ ఆవేశంతో.

"అదీ నిజమే."

ముగ్గురూ ఆలోచనలో మునిగిపోయారు.

* * *

తులశమ్మ ఇంటి ముందు కారాగింది.

పొత్తిళ్ళలోని పిల్లాణ్ణి భుజాన వేసుకుని కారు దిగాడు పరంధామయ్య.

"తులశమ్మ గారూ!" అంటూ పంచపాళీ లోనికి అడుగుపెట్టాడు.

"ఎవరు, నాయనా?" అంటూ కుట్టే విస్తళ్ళను వదిలేసి లేచి నించుంది తులశమ్మ.


"నేను — పరంధామయ్య నమ్మా!"

"నువ్వా, బాబూ! కూచో—ఎవర్నీ ఎత్తుకున్నావు?"

"ఇంకెవరు? నీ మనవడి కొడుకు."

తులశమ్మ ముఖం విప్పారింది.

"ఎవరు? మా నాయనా? తనింటికి వచ్చాడా?" అంటూ ఎంతో సంబరంతో పిల వాణ్ణి అక్కున చేర్చుకుని హత్తుకుంది.



FREE !!! **ముత్యాల సరాలు** ఉచితం!!

# పై వేషం చూచి తృణీకరింపకు

ఒక వ్యక్తి మురికిగుడ్డలు ధరిస్తున్నాడని వాడిని తృణీకరింపవద్దు. టెలిఫోను, గ్రామఫోన్లను కనుగొన్న మహా మేధావి Edison మొదటిసారి Boston పట్టణము ప్రవేశించినప్పుడు రక్తం గడ్డ కట్టించే చలిలో మురికితో పసుపు వర్ణం తిరిగిన నూలు బట్టలతో ప్రవేశించాడు. ఒక వ్యక్తి రాజభవనములాటి ఇళ్ళలో నివసింపకుండ, సాధారణ కుటీరములో నివసిస్తున్నాడని వాడిని తృణీకరింపవద్దు. అమెరికాదేశములో బానిసవృత్తి నిర్మూలంచేసిన 16వ ప్రెసిడెంటు Abraham Lincoln తన బాల్యంలో ఒక కర్రతో నిర్మించిన Cabin లో నివసించాడు. ఒక వ్యక్తి యొక్క తల్లిదండ్రులు విద్యలేని పామరులని, వారిని తృణీకరింపవద్దు. ప్రపంచ విఖ్యాతిగాంచిన కవి Shakespeare ( షేక్స్పియర్ ) తండ్రికి తన పేరు వ్రాయడం కూడ తెలియదు. ఒక వ్యక్తి మంత్రిగా గాని, వైద్యుడుగా గాని, అధికారిగా గాని ఉండకుండ సాధారణ వృత్తిలో నున్న వాడని వానిని తృణీకరింపవద్దు. ప్రపంచంలో Bible తరవాత ఎక్కువగా అమ్ముడు పోయిన పుస్తకం 'Pilgrim's Progress' రచయిత John Bunyan లోహ పాత్రలను అతుకు పెట్టేవాడు. ఒక వ్యక్తి శారీరకంగా దుర్బలుడని వానిని తృణీకరింపవద్దు. మహాకవి Milton గుడ్డివాడు. ఒక వ్యక్తి తన పాఠములు నేర్చుకొనుటలో మందమతి యని వానిని తృణీకరింపవద్దు. Hogarth విఖ్యాతిగాంచిన ఈ చిత్రలేఖకునికి చదువు ఏ మాత్రం అబ్బింది కాదు. వాడు వట్టి మందమతి. ఒకడు నత్తినత్తిగా మాట్లాడుచున్నాడని వానిని తృణీకరింపవద్దు. గ్రీస్ దేశపు సుప్రసిద్ధ ఉపన్యాసకుడైన Demosthenes ఒకప్పుడు కర్కశమైన ధ్వనితో నత్తిగా మాట్లాడేవాడు. అయితే సాధించి సాధించి తన నత్తిని పోగొట్టుకొని సుప్రసిద్ధ ఉపన్యాసకుడుగా పేరు పొందాడు.

జీవితములో ఎవ్వరినీ చిన్న చూపు చూడకు, అలక్ష్యము చేయకు, తృణీకరింపకు, ఎవ్వరి విలువ ఏ క్షణాన ఎలా మారిపోగలదో నీ వెరుగవు. నీవు అలక్ష్యము చేసి తృణీకరించిన వారే ఒకనాడు జీవితపు పందెములో నిన్ను దాటి ముందుకు పోగలరేమో. మానవుని కున్న అంతస్తు, అధికారంబట్టి వారిని ఆదరించి, ప్రేమించి వారిని దర్శించటం న్యాయము కాదు. క్రైస్తవము కాదు. కనికరము కాదు. దైవదృష్టిలో ఏ వ్యక్తి అల్పమైనవాడు కాదు, ఆ దివ్య దృష్టిలో వాని విలువ కడు గొప్పది. అందుకే ఈ మానవుడు నరకమనే నిత్యాగ్నిలో పడి తన పాపము వలన నిత్య నాశనము పొందకూడదని దేవుడు తన అద్వితీయకుమారుడైన క్రీస్తును ఈ లోకమునకు పంపించాడు. ఆ క్రీస్తును విశ్వసించి ప్రతివారు నశింపక నిత్య జీవము పొందవలెనని ఆయనను అనుగ్రహించాడు.

క్రీస్తు మీ కోసం చేసిన ప్రాయశ్చిత్త బలియాగములో విశ్వాస ముంచి మీ రెండుకు నిత్య నాశనము నుండి విడుదల పొందకూడదు?

—వదలవాడ చంద్రమతీదేవి

ఉచితం ఉచితం ఉచితం

మీరు మీ యింట్లో కూర్చొని బైబిల్ పరిశోధన మీద చక్కటి సర్టిఫికేట్ పొందాలన్నా బైబిల్‌కు సంబంధించిన అందమైన విలువగల పుస్తకాలు కావాలన్నా ఒక కార్డుపై మీ అడ్రసు స్పష్టంగా వ్రాయండి.

పోస్టు ఖర్చులు కూడా మావే.

ఇదీ అడ్రసు:
ఎస్ జాన్ డేవిడ్
పోస్ట్‌బాక్స్ నెం. 12
చిలకలూరిపేట
గుంటూరు జిలా ఆం. ప్ర.
A.M.G.

Gospel Message Inserted by A.M.G.

ఆమె కళ్ళ వెంట కన్నీటి బిందువులు జలజలా రాలసాగాయి. అంతులేని దుఃఖంతో పాటు అవధిలేని ఆనందం కూడా ఆ వృద్ధ స్త్రీని ఉక్కిరి బిక్కిరి చేశాయి.

"మా ఇంటి దీపం. మా బంగారుకొండ!" అంటూ పసివాడి చెక్కిలి ముద్దెట్టుకోబోయి, భయం భయంగా పరంధామయ్య వైపు చూసింది.

"ఫరవాలేదమ్మా, ముద్దు పెట్టుకో. వాడు నీ వంశాంకురం. వాడి మీద నీకున్న అధికారం మరెవ్వరికీ లేదు" అన్నాడు పరంధామయ్య గద్గదస్వరంతో. అతని కళ్ళనిండా నీళ్ళున్నాయి.

తులశమ్మ పిల్లవాణ్ణి తనివి తీరా ముద్దులాడింది. తన కన్నీటితో వాడి బుల్లి మేను అంతా తడిపి వేసింది.

"మీ నాన్నను, మీ తాతను ఈ చేతులతో ఎత్తి పెంచానురా, కన్నా! నిన్నెత్తుకోవడానికి నోచుకోలేదు. అయినా నీకేం ఫరవాలేదు, నాన్నా. తల్లి ఉంది. కొండలాంటి అవ్వా, తాతా ఉన్నారు. బోలెడంత ఆస్తి ఉంది. నువ్వెక్కడున్నా హాయిగా ఉంటే అదే చాలురా, బాబూ! ఈ ముసిలి ముండ ఏమైపోతేనేం?"

"అంత మాటనకమ్మా!" అన్నాడు పరంధామయ్య.

"నే నింకెవరి కోసం బతికేది నాయనా? ఇన్నాళ్ళూ ఆ మనమడికోసం బతికాను. వాడు కాస్తా తెల్లారి పోయాడు" అంటూ ముఖానికి పమిటచెంగు అడ్డు పెట్టుకుని ఏడ్చింది. నేడో రేపో ఈ కట్టె రాలిపోతుంది. అప్పుడు మా నాయన చేతనే తలకు కొరివి పెట్టించి పుణ్యం కట్టుకో, బాబూ!"

"లేదమ్మా! వీడు నీ పిల్లాడే! ఇకనుంచి నీ దగ్గరే ఉంటాడు— నీ దగ్గరే పెరుగుతాడు."

తులశమ్మ నోట మాట రాలేదు.

"అవునమ్మా, మోహన్ అంటూండేవాడు, నువ్వు దేవతవని. నిజంగా నువ్వు దేవతవేనమ్మా. మేమంతా పరవశించాం. కమలకి మళ్ళీ పెళ్ళి చేస్తున్నాం.

తులశమ్మ నవ్వింది.

పిల్లవాణ్ణి మరింత గాఢంగా హత్తుకుంది.

"అక్కర్లేదు, బాబూ! ఈ ముసలితనంలో నాకో చిట్టి గొప్ప నిచ్చావు— అదే చాలు. నాకింకేమీ వద్దు. నాకేం? కట్టెలా ఉన్నాను. వీడి కోసం మరో ముప్ఫై ఏళ్ళయినా బతుకుతాను. మీరు, నీ కూతురూ, కొత్త అల్లుడూ మారేళ్ళా సుఖంగా ఉండండి."

ఒక్క క్షణంలో తులశమ్మకు ఎక్కడలేని జవసత్వాలు వచ్చినట్లు తోచింది.

ఆమె కళ్ళలో వెలుగూ, ముఖంలో వికాసం చూసి అతను నివ్వెరపోయాడు. ఉన్నపాటున లేచి తులశమ్మ పాదాలు పట్టుకున్నాడు.

"పాపాత్ముణ్ణి— మా తప్పులన్నీ మన్నించు తల్లీ"

కాని తులశమ్మ ఇవేవీ పట్టించుకోవటం లేదు. పసివాణ్ణి మరీ మరీ హత్తుకుంటూ, వాడి శరీరం నిమురుతూ, గోడకున్న ఫోటోలవైపు చూస్తూ అపరిమితమైన ఆనందంతో సంచలించి పోతోంది.

మళ్ళీ ఆమెకో పట్టుగొమ్మ దొరికింది. ★